TIMES OF VARTHA (10-03-24)F_times of varha main (13-2).qxd 3/11/2024 5:48 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 11 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 246 | పేజీలు 06 | వెల : 6/-


## నేటి నుంచి యాదాద్రిలో వార్షిక బ్రహ్మోత్సవాలు

**స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి రేవంత్ దంపతులు**

**21న శతఘటాభిషేకంతో ఉత్సవాలకు ముగింపు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తెలంగాణలో ప్రముఖ క్షేత్రం శ్రీలక్ష్మీనరసింహస్వామి స్వయంభూ ఆలయం యాదా ద్రి క్షేత్రంలో నేటి నుంచి కొండంత పండుగ వేడుకగా జరుగనుంది. శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 11 నుంచి 21 వరకు 11 రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగే ఉత్సవాలకు, వచ్చే భక్తులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయ ఇఒ రామకృష్ణారావు తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కొండపైన తన సమావేశ మందిరంలో చైర్మన్ నర్సింహ్మమూర్తి, ప్రధానార్చకులు నల్లింథీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాదూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులతో కలిసి ఆదివారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లు తెలియజేస్తూ బ్రహ్మోత్సవాలకు రూ.కోటి 60 లక్షలు కేటాయించామని, ఉ త్సవాల సమయంలో ఎటువంటి ఆటంకాలు, ఇబ్బందులు లేకుం డా భక్తులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తూ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్ర ధాన ఘట్టాలైన 17న ఎదుర్కోళ్లు, 18న తిరుకల్యాణం, 19 దివ్యవిమాన రథోత్సవం జరుగుతుందని, 13 నుంచి 19వ తేదీ వరకు స్వామివారి అలంకార సేవలు అత్యంత వైభవంగా జరుగుతాయని, 15 నుంచి 20 వరకు భక్తుల కోసం ధార్మిక సంగీత మహాసభలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం సాధారణ రోజుల కంటే స్వామివారి ప్రసాదాన్ని అందుబాటులో ఉంచుతామనిని, ఆలయం లో ప్రసాద వితరణ చేపడతామనని, అన్నదానాన్ని కూడా ఎక్కువ మంది భక్తులకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## భారత జాగృతి కమిటీలు రద్దు..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారత జాగృతి కమిటీలన్నీ రద్దయ్యాయి. విదేశీ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు భారత్ జాగృతి అధ్యక్షురాలు కవిత కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కమిటీల రద్దు తక్షణం అమలులోకి వస్తుందని కార్యాలయంలో పేర్కొంది. అయితే, కమిటీల రద్దుకు సంబంధించి కారణాలు తెలియరాలేదు.

## మూడు తొమ్మిదులు పోయినా రుణమాఫీ కాలే..

- కాంగ్రెస్ మాయమాటలతో ప్రజలు మోసపోయారు
- మార్చి 17తర్వాత ప్రజల్లోకి వెళ్దాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సిఎం రేవంత్‌రెడ్డి దమ్ము, ధైర్యం ఉంటే పదవికి రా జీనామా చేసి, మల్కాజిగిరిలో తనపై పోటీ చేసి గెలవాలని బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రె సిడెంట్ కెటిఆర్ మరోసారి సవాల్ విసిరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ప్రభు త్వ మాజీ విప్ గంప గోవర్ధన్ అధ్యక్షతన జ రిగింది. పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తనపై చేసిన పలు వ్యాఖ్యలపై ఘాటు గా స్పందించారు. తనను తండ్రిచాటు కొడుకుగా అభివర్ణించిన సిఎం రేవంత్‌రెడ్డి.. కాం గ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజనర్సింహ వీరం తా ఎలా వచ్చారో చెప్పాలన్నారు. నేను రాం గ్రూట్‌లో రాలే.. మా అయ్య పేరు కెసిఆర్. బరాబర్ ఉద్యమ నుంచి వచ్చిన బిడ్డను. నీలాగా వాళ్ల, వీళ్ల బూట్లు నాకి, సంచులు మోసి రాలేదు.. ఒకసారి కాదు ..ఐదుసార్లు ఎం ఎల్ఎగా గెలిచాను. నీలాగా రాంగ్ రూట్లో రాలేదు. చవుట పనులు చేసి, పార్టీలు మారి, దిక్కుమాలిన పనులు చేసి రాలేదు. చేతగాని వాడినైతే మళ్లీ నేను సిరిసిల్లో గెలుస్తానా..? ఐదుసార్లు గెలిపించారు. కారు కూతలు, రోత మాటలు వద్దు.. ముఖ్యమంత్రిలాగా మాట్లాడు' అని రేవంత్ రెడ్డికి కెటిఆర్ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం రేవంత్‌రెడ్డి మరో ఏక్‌నాథ్ షిండే కావడం ఖా యమన్నారు. బడేభాయి ఛోటే భాయిను కలిసి కాంగ్రెస్‌ను ఖతం చేయడం ఖాయమన్నారు. ప్రజలు మోసం చేసేవారినే నమ్ముతారని, అలాంటివారినే గెలిపిస్తారని, నిజాయితీ గల మోసగాడిగా సిఎం రేవంత్‌రెడ్డి చరిత్రకెక్కారని ఎద్దేవా చేశారు. శాసనసభ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాయమాటలు, రంగుల సినిమాతో ప్రజను మోసం చేశారని, కానీ ప్రజలు ఇప్పుడిప్పుడే ప్ర భుత్వ నిజస్వరూపాన్ని తెలుసుకుంటున్నారని మబ్బుల వెనుకకు వెళితేనే సూర్యుని విలువ తెలుస్తుందని అన్నారు. అలాగే మనపనితనాన్ని తొందరలోనే ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిపోయినా మాత్రాన ఎవరూ అధైర్యపడొద్ద ని, ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలనే సూత్రంతో రా నున్న పార్లమెంట్ ఎన్నికల్లో కామారెడ్డి నుండి జైత్రయాత్ర కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో తప్పుడు ప్రచారలతో తప్పుదోవ పట్టించారని, ప్రజలను మోసం చేశారని, కొన్ని పొరపాట్లతో తాము ఓడిపోయామని అన్నారు.

మిగతా 6లో..

## ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలకు ఫ్రీ కరెంట్

- చర్చలే సమస్యలకు పరిష్కారం.. నిర్బంధాలు కాదు
- శాఖల వారీగా సంఘాలు ఉండాల్సిందే
- వారితో మంత్రివర్గ ఉపసంఘం చర్చిస్తుంది : ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సమస్యల పరిష్కారానికి చర్చలే మార్గమనీ, నిర్బంధాలతో ఏదో సాధిస్తామనుకుంటే పొరపాటేనని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయా శాఖల్లో సంబంధిత అంశాలపై ఉద్యోగ, ఉ పాధ్యాయ, కార్మిక సంఘాలతో చర్చించిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టంచేశారు. గత పదేండ్లుగా కేసీఆర్ కుటుంబమే సంఘాలకు గౌరవాధ్యక్షులుగా ఉన్నారనీ, సమస్యలు చెప్పుకునే అవకాశంలేక ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఉ ద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలను కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రం (ఎమ్‌సీహెచ్ఆర్డీ)లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. వారి సమస్యల పరిష్కారాన్ని కోరుతూ తమపార్టీ మ్యానిఫెస్టోలో పెట్టామనీ, అధికారంలోకి వచ్చాక దానికోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచితంగా విద్యుత్ ఇస్తామనీ, కిందిస్థాయి సిబ్బందిని కూడా నియమిస్తామని చెప్పారు. ఉద్యోగుల డిఏ అంశాన్ని మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. వివిధ శాఖల్లో దాదాపు 1,100 మంది రిటైర్డ్ ఉద్యోగులు పనిచేస్తున్నారనీ, వారి కొనసాగింపుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఉద్యోగుల్లో 95శాతం మంది నిజాయితీగా పని చేస్తున్నారని అన్నారు. ఉద్యోగ సంఘాలపై కక్షకట్టి వాటిని రద్దు చేస్తే%ే%ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్నే రద్దు చేశారని తెలిపారు. తెలంగాణ సమాజమంతా పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుందనీ, దీనిలో విద్యార్థి, ఉద్యోగ, కార్మిక, యువజన సంఘాల పాత్ర కీలకమైందని చెప్పారు. ఏ ఒక్క రాజకీయ పార్టీతోనో రాష్ట్రం సిద్ధించిందనుకోవడం అసంబద్ధ వాదన అని తేల్చిచెప్పారు. రక్తం చిందించకుండా తెలంగాణ సాధించామని మాజీ సీఎం కేసీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారనీ, కానిస్టేబుల్ కిష్టయ్య రక్తం చిందించారనీ, శ్రీకాంతాచారి మాంసపుముద్దలా మారారంటూ వారి త్యాగాలను సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. తనకు తానే తెలంగాణ బాపుగా కేసీఆర్ చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ బాపు సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ఆదాయం గణనీయంగా పడిపోయిందనీ, ఛిద్రమైన ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టేందుకు రోజుకు 18 గంటలు కష్ట పడుతున్నామని తెలిపారు. ఒక్కో చిక్కుముడి విప్పుతూ ఉద్యోగ నియామక ప్రక్రియను కొనసాగిస్తున్నామన్నారు. మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామనీ, 11వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని వివరించారు. ప్రభుత్వం మూడు నెలలే ఉంటుందని కొందరు ప్రకటనలు చేస్తున్నారనీ, తాము అల్లాటప్పాగా అధికారంలోకి రాలేదనీ, తమాషాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రతిపక్షనేత కేసీఆర్‌కు ప్రజాస్వామ్యంపై గౌరవం, విశ్వాసం ఉండాలని హితవు పలికారు. గవర్నర్‌తో మాట్లాడి ప్రొఫెసర్ కోదండరామ్‌ను శాసనమండలికి పంపుతామనీ, ఆయన ఎమ్మెల్సీగా ఉంటే మండలికే గౌరవమని అన్నారు. కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌హెచ్‌జీలకు స్కూల్ యూనిఫారాలు

విద్యార్థులకు యూనిఫామ్‌తో పాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు, పర్యవేక్షణను స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సూచించారు. దీనివల్ల స్కూల్స్ పైన నిరంతర పర్యవేక్షణ ఉండటంతో పాటు మహిళలకు ఆర్థికంగా చేయూతను అందించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. సమావేశానంతరం అక్కడే అయన విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయాలన్నారు. టీ-శాట్ ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో డిజిటల్ పాఠాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ ప్యానెల్ల ఏర్పాటుపై దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రయత్నం చేయాలని, సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ఎన్ఆర్ఐల సహాకారం తీసుకోవాలన్నారు.

మిగతా 6లో..

## డిప్యూటీ సిఎం భట్టిపై విహెచ్ గరం గరం

**నాకు ఖమ్మం సీటు రాకుండా అడ్డుకుంటున్నారు**

**పార్టీలో భట్టి ఎదుగుదలకు నేనే కారణం**

**కాంగ్రెస్‌లో బిసిలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు మరో సారి కీలక వ్యాఖ్యలు చేశారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కపై సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌లో బిసిలకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విహెచ్ ఆదివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తనకు ఖమ్మం లోక్‌సభ సీటు రాకుండా డిప్యూటీ సిఎం భట్టి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారో తెలియదని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. మొదట సీటు ఇస్తానని తెలిపా రని, ప్రస్తుతం తనను పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు భట్టి పార్టీలో ఆ స్థానంలో ఉన్నాడంటే దానికి తానే కారణమని, భట్టిని ఎమ్మెల్సీని చేసింది తానేనని విహెచ్ పేర్కొన్నారు.

మిగతా 6లో..



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 11-03-2024



## పెండింగ్ డిఏలు బిల్లులను తక్షణం విడుదల చేయాలి

### జిల్లా అధ్యక్షులు జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మధు

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మోతుకూరి మధు అధ్యక్షతన జిల్లా నూతన కార్యాలయం లో జరిగింది.నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది సమస్యలను వీలైనంతగా పరిష్కరించాలని తీర్మానం చేశారు.సిపిఎస్ విధానం రద్దు చేసి ఒపిఎస్‌ని పునరుద్దరించటం. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను వారి అభీష్టం మేరకు తమ పూర్వ జిల్లాకు స్థాన చలనం కలిగేలా చేయడం.2003 డీఎస్సీ వారికి తక్షణం పాత పెన్షన్ వర్తింపు.కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు తక్షణమే అమలుపరుస్తూ పర్మినెంట్ చేయడం.పండిట్, పి.ఇ.టి ల అప్గ్రేడేషన్. పెండింగ్ లో ఉన్న 4 డిఏలు లను వెంటనే ఇప్పించడం.పెండింగ్ బిల్లులను అన్నింటికి తక్షణమే క్లియర్ చేయించడం. నాణ్యమైన, అమోదయోగ్యమైన పిఆర్సిని ప్రకటింప చేయడం. పూర్తి స్థాయిలో టెట్ మినహాయింపుతో పదోన్నతులు, బదిలీలు త్వరగా కల్పించడం. పెండింగ్ లో ఉన్న స్పౌజ్ బదిలీలను చేపట్టడం. అంతర్ జిల్లా బదిలీలకు అనుమతిని ఇవ్వడం.పాఠశాలలో స్కావెంజర్లను అపాయింట్ చేయడం. పాఠశాలలో ఉచిత విద్యుత్ కు అనుమతిని ఇవ్వడం.పాఠశాలలో మౌళిక వసతులను కల్పించడం. మహిళా ఉపాధ్యాయినిలు తమ సర్వీసులో ఎపుడైనా వినియోగించుకునేలా చేయడం. త్వరలో పదవీ విరమణ చేయబోతున్న ఉపాధ్యాయులకు అన్ని రకాల బెనిఫిట్స్ పదవీ విరమణ రోజే అందేలా చేయడ.ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పించారు.చర్చ అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మాస పత్రిక ఉప సంపాదకులు చిత్తలూరి ప్రసాద్ , యలమద్ది వెంకటేశ్వర్లు,మోహన్ రెడ్డి,రెబ్బా శ్రీనివాస రావు, డి.వెంకటేశ్వర్లు,హుస్సేన్, జాల హరిత, జి.సుజాత,విజయ అమృత్ కుమార్, కట్టా శేఖర్, సోమ్లా,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

### 30 సంచుల్లో 15 క్వింటాలు స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో నాయబాదిలో పిడిఎస్ బియ్యం తరలిస్తున్నారని విశ్వసనియా సమాచారం మేరకు,మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు, సివిల్ సప్లై డి టి కలిసి అక్రమంగా తరలిస్తున్న 30 సంచులలో, 15 క్వీట్టాల్ల బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పోలిస్టేషన్ తరలించి, కేసు నమోదు చేశామని ఎస్ ఐ సుదీర్ రావు తెలిపారు.

## పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

### మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తోట రాజశేఖర్

### మున్నూరు కాపు ఉద్యోగినులకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





మహిళలే మహారాణులని, మహిళలు.. పురుషులతో సమానంగా అన్నింటిలో రాణిస్తున్నారని, వారు తలచుకుంటే ఎదైన సాధించగలరని నిరూపించారని నిజామాబాద్ జిల్లా పున్నూరు కాపు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తోట రాజశేఖర్ అన్నారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మున్నూరు కాపు ఉద్యోగులను ఈ సందర్భంగా ఒకే వేదికగా సన్మానించారు. తెలంగాణ మున్నూ రు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కార కార్యక్రమాన్ని ఆదివారం మేడ్చల్ లో ఘనంగా నిర్వహించారు. 33 జిల్లాల నుంచి ప్రతి జిల్లా ఉద్యోగాల్లో రాణిస్తున్న మహిళ ఉద్యోగులను సన్మానించినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా నుంచి అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి, ఇండియన్ ఉమెన్ హాకీ కోచ్ ఎండల సౌందర్య పటేల్, రేలారే రేలా గంగా పటేల్, ఎన్. విజయలక్ష్మి పటేల్, జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి. సుమలత పటేల్, అసోసియేట్ ప్రొఫెసర్ జిజి కాలేజ్ స్వర్ణలత పటేల్, సిడిపిఓ ఐసిడిఎస్ విజయలక్ష్మి పటేల్, భాగ్యలక్ష్మి పటేల్ సూపర్వైజర్, టీఎస్ ఎన్పీడీసీఎల్ సబ్ ఇంజనీర్ నగ్మా పటేల్, బెట్టు స్వరూప పటేల్ ఉపాధ్యాయు రాలను ఈ సందర్భంగా సన్మనించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తీర్మానం మల్లన్న, రాష్ట్ర అధ్యక్షుడు బాల శ్రీనివాస్ పటేల్, విశిష్ట అతిథి విశ్రాంత జాయింట్ కలెక్టర్ కోట్ల అరుణ కుమారి పటేల్ విచ్చేసి మహిళ ఉద్యోగినిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు తోట రాజశేఖర్ పటేల్, ప్రధాన కార్యదర్శి సూర్య రవీందర్, గౌరవ సలహాదారు లింబాద్రి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రావణ్ పటేల్ పాల్గొన్నారు.

## చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

చెరువులో దూకి ఓయువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన కంటెడి రాహుల్ (25)అనే యువకుడు శుక్రవారం రాత్రి ఇంటినుండి బయటకు వెళ్లాడని ఆదివారం ఉదయం గ్రామ శివారులోని పులి చెరువులో రాహుల్ మృతదేహం తేలిందని తెలిపారు. మృతుడు ఎడపల్లి వాసిగా గుర్తించి కుటుంబీలకు సంచారం అందించారు.శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుని తల్లి శశిరేఖ పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.



## మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారాలి

### రాష్ట్రంలో ఇల్లు లేకుండా ఏ ఒక్కరూ మిగలకూడదు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



రాష్ట్రంలో ఇల్లు లేకుండా ఏ కుటుంబం ఉండరాదు అనేది ఇందిరమ్మ రాజ్య లక్ష్యం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొదటి దశలో ఇవ్వనున్నట్టు తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రజలు చూసి చూసి అలసిపోయారని తెలిపారు. ఇది చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రంలోని అర్హులందరినీ గుర్తించి లబ్ధి చేకూరుస్తామన్నారు. ఈనెల 11న సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందించాలని నిర్ణయించాము. ఈ నెల 12న హైదరాబాదులో లక్షలాది మంది మహిళలతో భారీ సభ నిర్వహించి వడ్డీ లేని రుణాలకు తిరిగి శ్రీకారం చుడుతున్నట్టు తెలిపారు. డ్వాక్రా మహిళలు చిన్న చిన్న వ్యాపారాలకి పరిమితం కాకుండా వారు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. రాష్ట్ర విభజన నాటికి మనది ధనిక రాష్ట్రము. కానీ గత పాలకులు ఇందిరా క్రాంతి పథం ని అట కెక్కించరని ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు జావిద్ , చింతకాని మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, కూరపాటి కిషోర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణం ద్వారా అన్ని రంగాలలో అభివృద్ధి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, అన్ని రంగాలలో అభివృద్ధి పర్చడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి చింతకాని, ముదిగొండ మండలాల్లో పర్యటించి, రూ.4318.70 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు నుండి పాతర్లపాడు వరకు రూ. 700.00 లక్షలతో 5.30 కి.మీ మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు, రాఘవాపురం నుండి అల్లీపురం వరకు రూ. 200 లక్షలతో 1.70 కి.మీ. రోడ్డు విస్తరణ పనులకు, రాఘవాపురం నుండి లచ్చగూడెం వరకు రూ. 280.00 లక్షలతో 3.00 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డుకు, రాఘవాపురం నుండి లచ్చగూడెం వరకు రూ. 320.00 లక్షలతో 2.50 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు శంకుస్థాపన, బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో రూ. 20.00 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనమును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆళ్లపాడు నుండి గోవిందాపురం వరకు రూ. 289.80 లక్షలతో 3.20 కి.మీ. మేర నిర్మించనున్న నూతన బి.టి. రోడ్డుకు, లక్ష్మీపురం నుండి పాతర్లపాడు వరకు అనంతరం ముదిగొండ మండలం వనంవారి క్రిష్ణాపురం గ్రామంకు చేరుకొని గోకెనపల్లి వెంకటాపురం చిరుమర్రి వనంవారి క్రిష్ణాపురం జగన్నాదపురం ఆర్.అండ్.బి. రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంఖుస్థాపనలు చేశారు. రూ. 4,318.70 లక్షల వ్యయంతో 44.10 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గం అన్ని మారుమూల ప్రాంతాలకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి రవాణా వ్యవస్థను మెరుగుపర్చడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, అర్హులైన పేద వారందరికి అభయహస్తం సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు.అనంతరం చింతకాని మండలంలో పాత్రికేయుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని సహచర మంత్రిలతో కలిసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. నియోజవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున ప్రతి నియోజకవర్గానికి ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మార్చి 12వ తేదీన మరో బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం, సంక్షేమ పథకాలపై పాత్రికేయుల సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్యాంప్రసాద్, పంచాయితీరాజ్ ఎస్.ఈ. చంద్రమౌళీశ్వరరావు, ఖమ్మం ఆర్.డి.ఓ. జి.గణేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రుబాయిలు రాగాలు పుస్తకం తీసుకురావడం అభినందనీయం

### ప్రముఖ గజల్ కవి సూరారం శంకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మూడు దశాబ్దాలుగా నిరంతర సాహిత్య కృషి చేస్తూ పది పుస్తకాలు విభిన్న సాహిత్యప్రక్రియలలో రచించిన డాక్టర్ కాసర్ల ప్రస్తుతం రుబాయి ప్రక్రియలో “ రుబాయి రాగాలు “ పుస్తకం తీసుకురావడం చాలా ప్రత్యేకమైనదనీ, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే ఈ రుబాయి ప్రక్రియలో వచ్చిన తొలిపుస్తకం ఈ రుబాయి రాగాలు అనీ, దీనిని ఇందూరు జిల్లాకు, తెలంగాణ సాహిత్యానికి అందించిన డాక్టర్ కాసర్ల అభినందనీయులని ప్రముఖ గజల్ కవి సూరారం శంకర్ అన్నారు. ఆదివారం నగరంలోని మున్నూరు కాపు సంఘంలో డాక్టర్ కాసర్ల రచించిన “రుబాయి రాగాలు” పుస్తక పరిచయసభ ఘనంగా జరిగింది. ఇందూరు యువత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు ఆహ్వానం పలికిన ఈ సభకు సభాసమ్రాట్ వి. పి. చందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సభలో విశిష్ట అతిథులుగా సెంట్రల్ యునివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ త్రివేణీ మాట్లాడుతూ కమనీయ కవిత్వాన్ని అందించిన కాసర్ల రుబాయిలు చరిత్రలో నిలిచి పోతాయన్నారు. గిరిరాజ్ కళాశాల అసిస్టెంటు ప్రొఫెసర్ డాక్టర్ బోయిన్ పల్లి ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ కాసర్ల, ఇందూరు జిల్లా కవిత్వంలో మణికిరీటధారి అని, కవనకిరీటి అందుకే అయ్యాడని అన్నారు. ఈ సభలో విశాష్ట అతిథులుగా పాల్గొన్న తెలంగాణ భాషలో తొలిపుస్తకం ఇసిత్రం కవి పంచరెడ్డి లక్ష్మణ్, గుండారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. అమర్ నాథ్, పుస్తకాన్ని అందంగా కూర్చిన ప్రముఖకవి, చిత్రకారులు చింతల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సభలో రుబాయి రాగాలు ముఖపుస్తక కర్త సూరారం శంకర్ ను, అతిథులను, కాసర్ల కవిని ఘనంగా ఇందూరు యువత కార్యవర్గం ఘనంగా సత్కరించారు. ఈ సభలో కవులు దారం గంగాధర్, డాక్టర్ బలాష్ట్ మల్లేశ్, గంట్యాల ప్రసాద్, రాంనరేశ్, డాక్టర్ శారద, కందకుర్తి ఆనంద్, వసంత లక్ష్మణ్, గణపురం వెంకటేశ్, ఆల్గోట్ గంగాధర్, సమత, స్వప్న, ఇందిర, మల్లవరపు చిన్నయ్య ధనుంజయ, సారాపురం సురేందర్, పి. లక్ష్మణ్, పురుషోత్తమాచార్య, భట్టు శ్రీధర్, ఉపాధ్యాయులు లాటికర్ రాము, రాజేందర్, కృష్ణారెడ్డి, గీతాంజలి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న కారు.. పలువురికి గాయాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిద్రమత్తులో డివైడర్ ను ఢీకొని ఎదురుగా వస్తున్న కారుపై పడడంతో పలువురికి గాయాలైన ఘటన ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సిఫారం శివారులో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం బోధన్‌కు చెందిన అబ్దుల్ సలాం అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి టీఎస్08 ఈబి5292 నెంబరుగల కారులో హైదరాబాద్ వెళ్లి బోధన్ కు తిరిగి వస్తుండగా బోధన్ నుంచి నిజామాబాద్ వైపు వెళుతున్న ఏపీ25ఏజీ5030 అనే కారు ఎమ్మేసిఫారం శివారుకు చేరుకోగానే డ్రైవర్ నిద్రమత్తులో డివైడర్ ను ఢీకొట్టి ఎగిరి ఎదురుగా వస్తున్న మరో కారుపై పడింది.ఈ ఘటనలో రెండు కార్లలో ఉన్న పలువురికి గాయాల య్యాయి.అబ్దుల్ సలాం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
11-03-2024


# పసుపు ధరలు మరింత పైపైకి

**సాంగ్లీ మార్కెట్లో అంక్సాపూర్ రైతుకు రూ.18,900 పలికిన ధర**

**కేంద్రం ఎగుమతుల పెంపు, దిగుమతుల తగ్గింపులే కారణమంటున్న అధికారులు, వ్యాపారస్తులు**

**గత ఐదేళ్లలో దేశంలో లక్షన్నర ఎకరాలకు పైగా పెరిగిన సాగు విస్తీర్ణం**

**ధర ఇరవై వేలు దాటించి, తమ రికార్డులు తామే తిరగరాస్తామంటున్న ఎంపీ అర్వింద్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పసుపు రైతుల మొహాల్లో ఇప్పుడిప్పుడే ఆనందం కనబడుతుంది. అప్పుడప్పుడో 2011లో పదహారు వేలు దాటిన పసుపు ధర ఇప్పుడు ఆల్ టైం రికార్డులను బద్దలు కొట్టింది. గత వారం రోజుల క్రితం నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు ధర క్వింటాలుకు రికార్డు స్థాయిలో రూ.17,011 పలకడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన పోడోళ్ళ రాజు రైతుకు సాంగ్లీ మార్కెట్లో రూ.17,503 ధర పలకగా, నిన్న అదే గ్రామానికి చెందిన పాశపు మహేష్ అనే రైతుకు అదే మార్కెట్లో రూ.18,900 ధర పలకడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహబూబ్ నగర్ సమావేశంలో ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు ప్రకటన మంజూరు చేయించడం, వెంటనే క్యాబినెట్ లో ఆమోదం తెలపడం, పసుపు బోర్డుకు సంబంధించి గెజిట్ కూడా విడుదలవడం తెలిసిందే. ఈ ప్రకటనతో పసుపు ధరలు గత ఏడాదితో పోల్చుకుంటే ఒక్కసారిగా పెరిగాయి. పసుపు సాగు విస్తీర్ణం గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా పెరిగింది. 2018-19 లో 6,46,947 ఎకరాలు సాగు కాగా, 2022-23 లో 8, 04,259 ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఐదేళ్లలో 1,57,312 ఎకరాల పెరిగినప్పటికీ పసుపు ధరలు మాత్రం అమాంతంగా పెరుగుతున్నాయి. గత పది సంవత్సరాల నుంచి పసుపు ధరలు హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ గతంలో ఎన్నడూ కనీసం 6-7 వేలు ధర మించలేదు. కానీ గత నాలుగేళ్లలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా పసుపు ధరలు పెరుగుతున్నాయని అధికారులు వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. దీనికి మరింత బలాన్ని చేకూర్చే విధంగా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2018-19 లో పసుపు ఎగుమతులు 1,33,600 టన్నులు కాగా, 2022-23 నాటికి ఇది 1,70,085 టన్నులకు చేరింది. ఒకవైపు కేంద్రం ఎగుమతులను ప్రోత్సహిస్తూనే, పసుపు దిగుమతులను క్రమ క్రమంగా తగ్గించింది. 2018-19 లో 30,578 టన్నుల పసుపు దిగుమతి చేసుకోగా 2022-23 నాటికి దిగుమతులను 16,769 టన్నులకు తగ్గించింది. ప్రస్తుత ధరలపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ స్పందిస్తూ, మునుపెన్నడూ లేని విధంగా పసుపు ధరలు మార్కెట్లో ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, క్వింటాలు పసుపు ధరను 20,000 కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద కేంద్రం నిజామాబాద్ జిల్లాకు పసుపును ఎంపిక చేయడం, రాష్ట్రానికి పసుపు బోర్డు మంజూరు చేయడం, ఎగుమతులను పెంచి, దిగుమతులను సగానికి తగ్గించడం, స్పైసెస్ బోర్డుతో పని చేయించడం తదితర కారణాల వల్ల పసుపుకు మంచి ధర లభిస్తుందన్నారు. ప్రస్తుత ధరలను కూడా 20వేలకు పలికే విధంగా చేసి తమ రికార్డును తామే తిరగరాస్తామన్నారు. గతంలో పని చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పసుపు రైతులను నట్టేట ముంచాయని, సేంద్రీయ ఎరువుల ధరలు, కూలీ ఖర్చులు మహారాష్ట్రతో పోల్చుకుంటే మూడింతలు ఉండడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేక, వేలాదిమంది యువ రైతులు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లడం తదితర కారణాల వల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గిందని కానీ దేశీయంగా మాత్రం సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు.

# ఘనంగా మాతృశ్రీ విద్యా సంస్థల ఫేర్ వెల్ డే...

**భవిష్యత్ జీవితానికి విద్యను సోపానంగా మలుచుకోవాలి**

**విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్






విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని బోధన్ డివిజన్ ఏసీపీ పి. శ్రీనివాస్ పేర్కొన్నారు. జ్ఞానం అనంతమని, ఎంత జ్ఞానం సంపాదించిన తక్కువేనని విద్యార్థులకు ఆయన తెలిపారు. ఆదివారం బోధన్ పట్టణంలోని మాతృశ్రీ విద్యా సంస్థల ఫేర్ వెల్ డే కార్యక్రమాన్ని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బోధన్ ఏసీపీ శ్రీనివాస్, మండల విద్యాధికారి నాగ్ నాథ్ లు విచ్చేసి మాట్లాడారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటూ ఉన్నత విద్యావంతులు గా నిలవాలని కోరారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో పుస్తక పటణాన్ని ఇష్టంగా మలుచుకోవాలని సూచించారు.విలువలు లేని విద్య గుడ్డిదని, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని తెలిపారు. ఉన్నతమైన విద్యతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థుల కృషికి తోడ్పాటును అందిస్తున్న విద్యాసంస్థల ఆధ్యాపక బృందాన్ని అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకొని జీవితములో ఉన్నత స్థానాలలో స్థిరపడాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని విద్యావికాస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శ్రీనివాస్ రావు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ముందుగా ఏసీపీ శ్రీనివాస్ చేతుల మీదుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ విద్యా సంస్థల కరస్పాండెంట్ దిగంబర్ రావు, జయశ్రీ, ఉపాధ్యాయులు సుభాష్,అజయ్,రేణుక, మంజుష,శివశ్రీ ,పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త, సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే దేశానికే ఆదర్శం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి నగరంలోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ భారతదేశంలోని మొట్టమొదటి ఉపాధ్యాయులు సంఘసంస్కర్త, సామాజిక కార్యకర్తగా పనిచేసిన ఘనత ఆమెకు దక్కుతుందని అన్నారు. ఆ కాలంలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి బడుగు, బలహీన వర్గాల కోసం ఆమె పని చేసిన కృషి చాలా ఉందని, ఆనాటి కాలంలో మహిళలకు చదువుకు దూరం చేసే ఆలోచనలకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేసి దాంతోపాటు మూడో నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరుస్తూ అంటరానితనానికి వ్యతిరేకంగా, సతి సహగమనం వ్యతిరేకంగా పనిచేసే ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు యువకులు, మేధావులు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సావిత్రిబాయి పూలే ఆశయాల కోసం పనిచేస్తేనే ఆమెకు మనం నిజమైన నివాళులర్పించినట్టుగా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నిజామాబాద్ జిల్లా కార్యదర్శి వై. ఓమయ్య, ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం, ఏఐఎస్ఎఫ్ నగర్ నాయకులు పవన్ కళ్యాణ్, సాయి, నవీన్, నితిన్, రమేష్, తేజు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

**తెలంగాణ రాష్ట్ర జట్లలో ఉదయ్ కిరణ్, స్ఫూర్తి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





జాతీయస్థాయి జూనియర్ వాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మానస గణేష్, బి. శ్యామ్ తెలిపారు. ఇటీవల సికింద్రాబాద్ ఏస్‌రావు నగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్టుకు సన్నదత శిబిరానికి ఎంపిక చేశారు. ఏఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్స్ లో శిక్షణ శిబిరం నిర్వహించి ఇందులో నుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను తెలంగాణ జట్టుకు ఎంపిక చేశారు. ఇందులో నిజామాబాద్ జిల్లా బాలుర గట్టులో బీ. ఉదయ కిరణ్, బాలికల ఓ. స్ఫూర్తి తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు బీహార్ లోని పాట్న జిల్లాలో జరిగే 68వ జాతీయస్థాయి జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. జిల్లా క్రీడాకారులు ఎంపిక కావటం పట్ల జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి బీ. శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, సలహాదారులు ఎన్వి హనుమంత్ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు టీ. విద్యాసాగర్ రెడ్డి, బీ. మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కిషన్, కిషోర్, రంజిత్, రాజ్ కుమార్ కోశాధికారి రాజేశ్వర్, కృష్ణమూర్తి, సంఘ సభ్యులు సురేందర్, నాగేష్, వినోద్, సంజీవ్ సురేష్, శ్రుపాన్, సాయిబాబా, మాధురి, భాగ్యశ్రీ, స్వప్న, భాగ్య అభినందించారు.

# డిచ్ పల్లి మండల బిజెపి మైనార్టీ అధ్యక్షుడిగా అఖిల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డిచ్ పల్లి మండల బిజెపి మైనార్టీ మండల అధ్యక్షుడిగా సుద్ధపల్లి గ్రామానికి చెందిన అఖిల్ ను ఎన్నుకున్నారు. డిచ్ పల్లి మండల అధ్యక్షుడు వెంకట రమణ, మాజీ నిజామాబాద్ మున్సిపల్ ఫోర్ లీడర్ అంబదాస్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు రవి గౌడ్, బాలయ్య, పరశురాం నాయక్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సతీష్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కిరణ్ గౌడ్, మాజీ సర్పంచ్ శివారెడ్డి, రవి నాయక్, సురేష్ నాయక్, అబ్బులు తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలంలోని ఉత్తూనూరు ఉన్నత పాఠశాల 2006 - 2007 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాల్గొని అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. అప్పట్లో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను పిలిచి ఘనంగా సత్కరించారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను, తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఇలా తెలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు.

# గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి తరలిన నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనానికి పట్టణానికి చెందిన గౌడ సంఘం నేతలు తరలి వెళ్లారు. ఈ సమ్మేళనంలో రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గౌడ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనానికి తరలిన వారిలో గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, రామగుండం మున్సిపల్ కార్పొరేటర్ పొన్నం విజయ్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు కలరు.




# రాజకీయ లబ్ధి కోసమే ఎంపి అరవింద్ బంజారుల పై కపట ప్రేమ

**బి జే పి బంజారులకు చేసింది శూన్యం**

**కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి ధ్వజం**

**విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ ఎంపీ కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టి స్వార్థ రాజకీయాలకు తెరలేపుతున్నారని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ భవన్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల డిక్లరేషన్ లో చెప్పిన విధంగా ఆదివాసీ కార్పొరేషన్, గిరిజన కార్పొరేషన్, ఎరుకల కార్పొరేషన్ తీసుకువస్తుందని, అదేవిధంగా అసైన్డ్ భూములకు, పోడు భూములకు పట్టాలు ఇస్తామని తెలిపారు. ఆదివాసీ, గిరిజన సోదరులు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షాన నిలుస్తారనే భయంతో ఎంపీ అరవింద్, రామ్ రావు మహారాజ్ విగ్రహాలు పంపిణీ చేశారని, నిజంగా అరవింద్ కు గిరిజనుల పట్ల ప్రేమ వుంటే కేంద్రంతో మాట్లాడి ప్రతి తండాలో రామ్ రావు మహారాజ్ గుడిలు కట్టించాలని డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల్లో మా బంజారాల గురువైన రామ్ రావు మహారాజ్ యొక్క ఆశీర్వాదం తీసుకొని ఎన్నికల్లో గెలిచిన అరవింద్ గురువుకు మాట ఇచ్చిన విధంగా గిరిజనుల అభివృద్ధికి కానీ, గిరిజనుల పక్షాన గాని ఏనాడూ నిలపడ లేదని, కేవలం బిజెపి తమ స్వార్థ రాజకీయల కోసమే రామ్ రావు మహారాజ్ విగ్రహాలను వారి ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేస్తామన్నారు. రాజకీయాల కోసం రామ్ రావు మహారాజ్ పేరును వడుకోవడాన్ని గిరిజన ఆదివాసీ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నామని యాదగిరి అన్నారు. బిజెపి పార్టీ ఏనాడు బంజారాల అభివృద్ధి పట్ల గౌరవం చూపలేదని విమర్శించారు. ఎంపీ అరవింద్ ఐదేళ్ల తన అధికార హయాంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న తండాలలో ఏమి అభివృద్ధి చేశారని ఆయన అరవిందుకు చిత్తశుద్ధి ఉంటే తండాలలో పూర్తి అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. శనివారం బిజెపి పార్టీ అరవింద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంతు సేవాలాల్ రామ్ రాజ్ మహారాజ్ సమావేశంలో కేవలం తన రాజకీయ లబ్ధి కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేశారు తప్ప బంజారాల పట్ల ఎంపీకి ఎలాంటి గౌరవం లేదని విమర్శించారు. సంతు రామ్ రావు మహారాజ్ ధర్మం భక్తి పట్ల బంజారాలకు ఆదేశించారు తప్ప ఆ మార్గాన్ని ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా యాదగిరి తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా బంజారాల పట్ల నిర్లక్ష్యం వహించారని, ఆయనకు పట్టిన గతే బిజెపికి ఎంపీ అరవింద్ కు పడుతుందన్నారు. అదేవిధంగా మా గిరిజనులకు ఆరాధ్య దైవం అయిన రామ్ రావు మహారాజ్ ను బిజెపి రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, రామ్ రావు మహారాజ్ ను రాజకీయ రొంపిలోకి తీసుకరావద్దని విజ్ఞప్తి చేశారు. మా గిరిజనుల పట్ల ప్రేమ, మా అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే మా దీర్ఘకాలిక డిమాండ్ అయిన యస్.టీ లకు ఉన్న రిజర్వేషన్స్ 10% నుంచి 12% పెంచాలని ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ కు యాదగిరి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న యస్.సి, యస్.టి బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, యన్.ఐ.టి, ఐ.ఐ.టీ లాంటి ప్రతిష్టత్మక విద్య సంస్థలను నిజామాబాదు పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులను హైకోర్టు, సుప్రీం కోర్టులలో న్యాయమూర్తులుగా నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్రం గిరిజనుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడంలో విఫలమైన బిజెపి ప్రభుత్వం దాని వైఫల్యలను కప్పిపుచ్చుకోవడానికి, గిరిజనులను ప్రక్కదోవ పట్టించడానికి రామ్ రావు మహారాజ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేస్తున్నారని, గిరిజనుల పట్ల దొంగ ప్రేమను నటిస్తున్న వాటిని గిరిజనులు నమ్మి మోసపోరని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి, తరచంద్ నాయక్, ప్రకాష్ నాయక్, రవి నాయక్, సుర్యనాయక్, వెంకట్రంనాయక్, శ్రీను, నరేందర్, మోతీలాల్, గిరిజన సోదరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 11-03-2024



# సింగరేణి భవిష్యత్తుపై చిగురిస్తున్న ఆశలు

## నూతన గనుల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి
## చొరవ చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
## సింగరేణి సిఎండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

రాష్ట్రంలో 135 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన సింగరేణిలో క్రమక్రమంగా భూగర్భ గనులు కనుమరుగమవుతున్నాయి. ఒకప్పుడు లక్షకు పైగా కార్మికులతో కళకళలాడిన సింగరేణి ప్రాంతం నేడు కార్మికులు లేక వెలవెలబోతుంది. ప్రత్యేక రాష్ట్రంలో సింగరేణి అభివృద్ధి పథంలో పయనిస్తూ, నూతన గనులతో సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రజలందరూ భావించారు. కానీ ఉపరితల గనులు (ఓసిపి) మినహా యిస్తే భూగర్భ గనులు, నూతన గనుల ఏర్పాటుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చొరవ చూపలేదని సింగరేణి వ్యాప్తంగా విమర్శలు కలవు. ఈ ప్రభావంతో సింగరేణి వ్యాప్తంగా బిఆర్ ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలిందని చెప్పవచ్చును. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైయ్యింది. సింగరేణి వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒకే అభ్యర్థి విజయం సాధించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సింగరేణి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు ప్రత్యేక దృష్టి సారించారని చెప్పవచ్చును. ఇందులో భాగంగా సింగరేణి కి నూతన చైర్మన్ అండ్ మేనేజిం గ్ డైరెక్టర్ (సిఎండి) గా సంస్థల్లో డైరెక్టర్ గా కార్మికుల మన్ననలు పొందిన ఎన్ బలరాం ను నియమించారు. నూతన సిఎండి గా బాధ్యతలు చేపట్టిన బలరాం మూడు నెలల్లోనే సింగరేణిలో ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా కారుణ్య నియామకాలు, గతంలో ఎంపిక పూర్తయిన ఎక్స్ టర్నల్ క్లర్క్ లకు పెద్ద ఎత్తున హైదరాబాద్ లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. అదేవిధంగా సంస్థలో అంతర్గత ఖాళీల భర్తీకి సైతం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో







పాటు జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచర్ల - 2బొగ్గు క్షేత్రాన్ని సింగరేణికే కేటాయిం చాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి విక్రమార్క నేతృత్వంలో సింగరేణి సిఎండి బలరాం ఇటీవల కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని న్యూఢిల్లీలో కలిసి బొగ్గు క్షేత్రాన్ని సింగరేణికి కేటాయించాలని కోరారు. దీనిపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, సూత్రప్రాయంగా అంగీకారం తెలుపగా, తాడిచెర్ల-2 గనిని సింగరేణికే కేటాయించే ఉత్తర్వులు త్వరలో జారి కానున్నట్లు తెలియ వచ్చింది. తాడిచెర్ల-2 గని కేటాయింపుతో 30 సంవత్సరాల గని జీవితకాలంలో 182 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు వెలికి తీయాల్సి ఉంటుంది. అదే విధంగా సింగరేణికి ప్రతియేటా ఐదు మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంది.

### ఏరియాల్లో నూతన గనులపై మొలకెత్తిన ఆశాలు

ఈ నెపద్యంలో బెల్లంపల్లి రీజియన్ లోని ఏరియాలో సైతం ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయిన కేకే 6 భూగర్భ గనితోపాటు శ్రావణపల్లి ఓసీపి లకు సైతం అనుమతులు కోరాలని సింగరేణి భావిస్తుంది. ఆ దిశగా సింగరేణి సిఎండి బలరాం రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లినట్లు సమాచారం. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు గనులకు సంబంధించి కేంద్రం అనుమతులను సైతం కోరనున్నారు. కేంద్ర ప్రభుత్వం గనుల వేలం పాటలో ఈ రెండు గనులను పెట్టినప్పటికీ వేలం పాటలో ఎవరు మొగ్గుచూపుకపోవడంతో వాటిని సింగరేణికే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విన్నవించే అవకాశం కలదు. అదేవిధంగా రాష్ట్రంలో ఆరు జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి ప్రాంతంలో నూతన భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనుల ఏర్పాటుకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తూ, దీనికి సంబంధించిన పూర్తి ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వానికి అందించాల్సిందిగా సీఎండీ బలరాంకు రాష్ట్ర ప్రభుత్వ సూచించినట్లు తెలియ వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంతో సింగరేణిలో కొత్త గనుల ఏర్పడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. సింగరేణి నూతన సిఎండి బలరాం రానున్న బొగ్గు అవసరాలను దృష్టిలో పెట్టుకొని, నూతన గనుల ఏర్పాటే లక్ష్యంగా పనిచేస్తున్నారు. దీంతో సింగరేణికి రానున్న రోజుల్లో మంచి రోజులు వస్తున్నాయని ప్రచారం సింగరేణి వ్యాప్తంగా జోరుగా సాగుతుంది.

# సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సమాజంలో నేటి మహిళలు దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని బిసి కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు, విహెచ్పిఎస్ జాతీయ అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ తెలిపారు. బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మశాలి భవనంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి సత్యనారాయణ హాజరై, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు కులమతా భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించి, అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. విద్యతోనే స్త్రీ అభ్యున్నతి సాధ్యపడుతుందని భావించి, తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తోకలిసి సావిత్రి బాయి పూలే మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించారని తెలిపారు. వారు మహిళా హక్కుల కోసం పోరాటం చేయడం సామాజిక బాధ్యత భావించారని తెలిపారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ఉన్న వ్యక్తుల ముందుకు నడవలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు చిలగాని సుదర్శన్, మడిపెల్లి వెంకటేశ్వర గౌడ్, గాదాసు శంకరయ్య, సామల సత్యనారాయణ, గాజుల ప్రతాప్, వెల్ది ప్రభాకర్, బండారి రాజేశం, ఉడుత చంద్రమౌళి, మండ భాస్కర్ బుర్ర రాజు, గుడిమెట్ శ్రీనివాస్, రాంటెంకి దుర్గరాజు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందు, ప్రముఖ కవి, రచయిత సుందిళ్ల రాజయ్య లు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత,బిసి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత, బిసి సంఘాల నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చందు, రాజయ్య లు మాట్లాడుతూ, విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేయడంతో పాటు సమాజ చైతన్యమే లక్ష్యంగా సేవలందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి మొదటి మహిళా ఉపాధ్యాయురాలని తెలిపారు. చిన్న వయసులోనే అత్యాచారాలకు గురైనటువంటి వారిని అక్కున చేర్చుకుని విద్యాబోధన అందించినటువంటి సేవకురాలని,మరణించేంతవరకు తన జీవితాన్ని ప్రజల కోసమే పనిచేసిన ఉపాధ్యాయురాలాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సకినాల శంకర్, ఎండి హుస్సేన్,ఎండి సలాముద్దీన్,ఆయా కుల సంఘాల నాయకులు కనకం రవి, పల్లె నర్సింహులు, బొలిశెట్టి రాజయ్య, వేణు, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ లోకం సావిత్రిబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



నిజాయితీగా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా,నిస్వార్థ సేవలతో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం,అలుపెరుగని పోరాటం చేసిన సాహస వీర నారి సావిత్రిబాయి పులే అని, ఆమె జీవితాన్ని నేటి మహిళ లోకం స్ఫూర్తిగా తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్ లు తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, స్త్రీల విద్యాభివృద్ధికి, పీడిత ప్రజల కొరకు కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘం సంఘం యువజన అధ్యక్షుడు మూడారపు శేఖర్,కోశాధికారి ఓద్దాం సాగర్, ముఖ్య సలహాదారులు బేర వేణుగోపాల్,మీడియా ఇంచార్జ్ ఎండి హుస్సేన్, నాయకులు కట్కోజుల వేణు, మహారాజు సంపత్, బొల్లిశెట్టి రాజన్న, రంజాన్, శేఖర్, రాజు, ప్రభాకర్, రాయబారపు వెంకన్న, రాజు, అనుప మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాలకు ఇండ్ల నిర్మాణాల మంజూరు చేయడం హర్షనీయం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా బలహీన వర్గాలకు ఇళ్ల నిర్మాణాలపై మంజూరి అనుమతి ఇవ్వడం ఆశించదగ్గ విషయమని అన్నారు.గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలలో వేలాది మందికి గుడిసెలు వేయించడం జరిగింది. అట్టి స్థలాలలో ఉన్న పేదలందరికీ పట్టాలిచ్చి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి, జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు మురుగండ్ల లక్ష్మయ్య, జిల్లా సమితి సభ్యులు తొట్ల ప్రభాకర్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కోపగాని రవికుమార్ , తదితరులు పాల్గొన్నారు.



# సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ బలగాలతో లాంగ్ మార్చ్



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె ఆదివారం మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో లోక సభ ఎన్నికల వేళ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా పోలీస్ బలగాలతో లాంగ్ మార్చ్ నిర్వహించినట్లు సిఐ రామ కృష్ణ రెడ్డి తెలిపారు లోక్‌సభ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో భద్రత కల్పన భావాన్ని తెలియజేస్తూ మండల పరిధిలోని నామవరం ,రాఘవాపురం, రాఘవపురం ఎక్స్ రోడ్, సిరికొండ, లాల్ తండా ,రావి పహాడ్, గ్రామాలలో నలభై మంది సిఐఎస్ఫ్ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌తో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి , మోతే ఎస్సై యాద వేందర్ రెడ్డిల పర్యవేక్షణలో లాంగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోతే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, కానిస్టేబుల్స్ రవి కుమార్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ లారీ పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న టిప్పర్ లారీ (టిఎస్ 21టి 9992)ని ఆదివారం పట్టణ పోలీసులు పట్టుకున్నారు. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లాలోని రెబ్బెన నుండి జగిత్యాల వైపు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ లారీని పట్టుకోవడం జరిగిందని, లారీ డ్రైవర్ ను విచారించగా,అతడు తన నేరాన్ని అంగీకరిస్తూ,రెబ్బెన చెందిన నార్ల శ్రీనివాస్ అనే వ్యక్తి దగ్గర నుండి జగిత్యాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు.ఇసుక కు సంబంధించి ఎలాంటి పత్రాలు లభించనందున ఈమేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



మహిళా దినోత్సవం పురస్కరించుకొని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గడ్డం సరిత ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలు సేవలందిస్తున్న పలువురు మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. సన్మానం అందుకున్న జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు సరిత, లాయర్ మణి, మెప్మా ఆర్పి సరోజ, టైలర్ ప్రమీల, వనిత క్లబ్ రీజియన్ కార్యదర్శి ధనలక్ష్మి,పోలీస్ కానిస్టేబుల్ లు కలరు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళా తన కాళ్లపై తాను నిలబడే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు బొడ్ల కవిత,ఉమా, సావిత్రి, లహరిక తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ ఘనంగా జయంతి ఉత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల సందర్భంగా భోగ్ బండార్ కార్యక్రమం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ శ్రీ రమేష్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ బొమ్మ దగ్గర నుండి సిరి ఫంక్షన్ హాల్ వరకు సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు.

TIMES OF VARTHA (10-03-24)F_times of varha main (13-2).qxd 3/11/2024 5:48 AM Page 5





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
11-03-2024



# భువనగిరి నడిబొడ్డులో వక్ఫ్ ప్రభుత్వ భూముల్లో

# కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు?

**ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఉక్కుపాదమే అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ముఖ్యమంత్రి ఆదేశాలు తమకు పట్టవంటూ నిద్ర నటిస్తున్న వక్ఫ్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు.**

**రాత్రుళ్ళకు రాత్రుళ్లు అవినీతి అక్రమార్కులు ఖబ్జాలు చేస్తుంటే వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఉలుకు లేదు పలుకు లేదు.?**


**భూ కబ్జాల వెనుక కొందరు కాంగ్రెస్ నేతల హస్తం ఉన్నట్లు గుసగుసలు.?**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

రాష్ట్రంలో ప్రభుత్వ భూములను కబ్జాలు చేసేందుకు ప్రయత్నిస్తే అటువంటి కబ్జాదారులను గుర్తించి ఉక్కు పాదం మోపుదాం, వారు ఎంతటి వారైనా సరే, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు, కబ్జాలపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన సత్వరమే స్వీకరించి, కఠిన చర్యలు చేపట్టాలంటు హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, వాటి పరిధిలోని మున్సిపల్ అధికారులు, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలంటు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భారత టాకీస్ సమీపంలో 913, 963 సర్వే నెంబర్లలో 3౩36 గుంటల వక్ఫ్ ప్రభుత్వ భూమిని దర్జాగా కొందరు భూ ఖబ్జాదారులు రాత్రికి రాత్రే కబ్జాల చేసిగోడల నిర్మాణం చేపడుతూ సంబంధిత అధికారులకే సవాలు విసురుతున్నారు. ఈ పరిస్థితుల్లో సత్వరమే స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిన అధికారులు నిద్ర నటిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో ఒక వర్గానికి చెందిన అక్రమార్కులు తమ వద్ద వక్ఫ్ బోర్డ్ వారు ఇచ్చిన కాగితాలు ఉన్నాయన్నట్లు బుకాయిస్తు రాత్రికి రాత్రే పట్టణ ప్రజలంతా గాడ నిద్రలో ఉన్నప్పుడు వేలాది మునిసిపల్ గనేట్ రాళ్ళతో బేస్ మెట్స్ గోడలు నిర్మిస్తు... ఏ ప్రభుత్వ అధికారి తమకు ఎదిరించుతాడో చూస్తామని? అంటూనే,20వ వార్డు ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తూన్న ఆ వార్డు కౌన్సిలర్ ఇంతవరకు లిఖితపూర్వకంగా సంభందిత అధికారులకు ఫిర్యాదు చేయలేదని అవార్డు ప్రజలే ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో భువనగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అదే పేద ప్రజలు చిన్నపాటి ప్రభుత్వ భూమిలో డబ్బాలు వేసుకున్న జెసిబి లతో ఆగమేఘాల మీద ఇటీవల తొలగించిన సంఘటనలను పట్టణ ప్రజలు చూస్తున్నారు. ఇదిలాడగా హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఫైల్ నెంబర్. 18/ఆర్ అండ్ ఆర్ / వై ఏ డి/2023. తేదీ18-12-2-2023, ద్వారా జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించుచుకుంటున్నామంటూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వీటి ప్రతులను సంబంధిత అధికారులను పంపుతూ, ఇట్టి ఉత్తర్వులను అమలు చేయని వారిపై, సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని, కబ్జా దారులను గుర్తించి కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆ ఉత్తరువులలో హెచ్చరించారు. వీటి ప్రతులను వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కు, కార్యాలయ ఆడిటర్ కు, పి ఏ టు సీఈవో వక్ఫ్ బోర్డ్, లకు పంపించారు. 1987 నుండి కొనసాగుతున్న అంశంలో హఠాత్తుగా అక్రమ నిర్మాణాలు చేపట్టే వారి వెనుక అధికార కాంగ్రెస్ పార్టీ కి చెందిన కొంతమంది ఉన్నట్లు, ఆ ధీమాతోనే రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఇటీవల వక్ఫ్ భూముల పరిరక్షణ కమిటీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భూ కబ్జా దారులను అడ్డుకొని, చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో పట్టణంలో ఎక్కడ ప్రభుత్వ భూమి, వక్ఫ్ బోర్డు భూమి, బంచరాయి పోరంబోకు, శికం భూములు కనిపించిన కబ్జాలకు గురి కావచ్చునని పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాయదశరత మాట్లాడుతూ ఎటువంటి చట్టపరమైన పత్రాలు లేకుండా భువనగిరి నడిబొడ్డున ప్రభుత్వ భూములను కొందరు కబ్జాలకు పాల్పడుతున్న,. కబ్జాదారులపై చట్టపర చర్యలతో పాటు ట్రేస్ పాస్ క్రిమినల్ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో అసాంఘిక శక్తులు చెలరేగకుండా చూడాలని అధికారులతో కోరుతున్నారు..



TELANGANA STATE WAQF BOARD
Razzack Manzil Opp. Public Gardens, Nampally, Hyderabad

F.NO.18/R&R/YAD/2023 Dated: 18-12-2023

:: MEMO ::

Sub: TSWB – R&R Section Hyderabad – Yadadri Bhongir – Ashoorkhana Pasha its attached property in Sy. No. 963 to an extent 1.18 Gts situated at Yadadri Bhongir (V & M) – Memo No. 18/R&R/YAD/2023, dated 31-10-2023 is hereby withheld with immediate effect – Orders issued - Reg.

Ref: 1. Joint report of the Inspector Auditor Waqf Yadadri Bhongir District along with Surveyor, TSWB, dated 12-07-2023.
2. Memo No. 18/R&R/YAD/2023, dated 31-10-2023.
3. Joint report of the Inspector Auditor Waqf Suryapet & Rangareddy District Dated 18-12-2023.

***

With reference to the Joint report of the Inspector Auditor Waqf Yadadri Bhongir District along with Surveyor, TSWB, dated 12-07-2023 vide reference 1st a Memo No. 18/R&R/YAD/2023, dated 31-10-2023 has been issued vide reference 2nd cited.

In the reference 3rd cited, the Inspector Auditor Waqf Rangareddy District reported that some individuals have trespassed into the waqf land and carried out cleaning / leveling the ground position work without prior permission sanction of T.S. Waqf Board, hence the allotment orders / Memo No. 18/R&R/YAD/2023, dated 31-10-2023 issued may be withheld.

In view of the report of the field staff vide reference 3rd cited, the Memo no 18/R&R/YAD/2023, dated 31-10-2023 is hereby kept-abeyance till further orders. I A concerned is hereby directed to take necessary action against illegal encroachers immediately he is liable to take disciplinary action on his careless attitude by allowing the west interest person for illegal concertation in the subject waqf land without approval of the board.

I/c CHIEF EXECUTIVE OFFICER

To,
1. The Inspector Auditor Waqf, Yadadari Bhoungiri District.
2. The Accounts Officer for information.
3. P.A. to C.E.O. for information.

## తూము వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మూసాపేట్ ఇందిరాగాంధీ బొమ్మ దగ్గర, లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్, సుజాత కాంప్లెక్స్ ముందు తూము వినయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ చైర్మన్ (ఓ బి సి) ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడానికి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ కూకట్పల్లి మూసాపేట్ మాజీ సర్పంచ్ తూమ్ శ్రీనివాస్ రావు తనయుడు తూమ్ వినయ్ కుమార్ రాజకీయ అరంగేట్రం చేసినందుకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ వారికి రాజకీయంగా భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని స్థానిక నాయకులు కోరుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగ రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, ఎల్లా రావు, కరక పెంటయ్య, ఎల్లేష్, బానాల వెంకటేష్, బింగి రము, మహేష్, యాకయ్య, అవినాష్, శ్రీకాంత్, కుమార్, సంతోష్, బాబు టింకు, జోరాపురి అశోక్, కూకట్పల్లి నియోజకవర్గం నికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్థానిక బీసీ ఎస్టీ ఎస్సీ మైనారిటీ వర్గానికి చెందిన వారందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు..

## నూతన డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎంపీపీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్ మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలో నస్కల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో 50 మీటర్లుగాను నూతన డ్రైనేజీ పనులకు సంబంధించి ఆదివారం స్థానిక ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఒక్క లక్ష 71000 మంజూరైనట్లు మంజూరైనట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో నాటి లక్ష్మా గౌడ్ ,పాదాల నాగేష్ ,దుబాయ్ సంజీవ్, దుర్గయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త - శంకరంపేట్ మెదక్



మెదక్ జిల్లా నియోజకవర్గంలోని చిన్న శంకరంపేట కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సందర్శించారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుమ్ కుంట నర్సారెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా శంకరంపేట మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అప్పుల బాధతో ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్





బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన నర్సింలు అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. వ్యవసాయం కోసం అప్పులు చేసి బోర్ వేయగా నీరు రాకపోవడంతో నర్సింలు తీవ్ర మనోవేదనకు గురైనట్లు పేర్కొన్నారు. వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరి వేసుకుని బల మరణానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు వివరించారు.

## జాజిరెడ్డిగూడెం శివాలయంలో అన్నదానం



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని మూసీ నదికి వెళ్లే మార్గంలో గల శ్రీశ్రీశ్రీ పార్వతి రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి అన్నదాన కార్యక్రమానికి దురుసోజు సతీష్ హేమలత,పులిహోర దాతలు గోగుల మమత రామ్మూర్తి, గుడిపల్లి సోమిరెడ్డి సులోచన, నర్సింగ వెంకన్న నర్సమ్మ అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్,పెద్ది శ్రీనివాస్,శిగ రవికుమార్, బోయపల్లి వీరసోములు, నర్సింగ కృష్ణమూర్తి,మేకల సత్యనారాయణ,బోయపల్లి జలంధర్,నర్సింగ పెద్ద లింగయ్య, బోల్లం సైదులు, మామిడి నాగరాజు,నిమ్మల నిరంజన్, నర్సింగ మహేష్,మూడ శివ శంకర్, నిమ్మల శేఖర్,బింగి శ్రీశైలం, సైదుల చిన్నరాములు,పున్న రాజు,కుంభం సురేష్,జేరిపోతుల రాంప్రసాద్,దాసరి బాబురావు, ఆకారపు శ్రీను,బోయపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రామయంపేట మండలంలో సావిత్రిబాయి వర్ధంతి

టైమ్స్ అఫ్ వార్త -రామాయంపేట, మెదక్



మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని రామయంపేట బీసీ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి 127 వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న పూలే దంపతులకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు 21% ఫిట్మెంట్‌తో పిఆర్సి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 21 శాతం ఫిట్మెంట్స్ తో పిఆర్సి ప్రకటించడాని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆర్టీసీ ఉద్యోగస్తులు వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 8 ఆర్టిసి డిపోలు ఉన్నాయి అక్కడ ఉన్న డిపోల పరిధిలో 22 44 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో అత్యధికంగా డ్రైవర్లు కండక్టర్లు 1500 మందికిపైగా ఉద్యోగస్తులు ఉంటారు సంగారెడ్డి లోని ఆర్ఎం పరిధిలో 47 మందికి పైగా ఉద్యోగస్తులు పనిచేస్తున్నారు వీరందరికీ సీనియార్టీ ప్రకారం పిఆర్సి వర్తిస్తుంది.

## బికొండాపూర్‌లో విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - చేగుంట, మెదక్



మెదక్ జిల్లా చేగుంట మండలం బి వెంకటాపూర్ లో ట్రాన్స్ఫారం వద్ద కరెంట్ షాక్ తగిలి యువరైతు మృతి చెందాడు. దళిత బాద్ మండలం గువ్వలేవికి చెందిన బోయిని గణేష్ అనే రైతు తన పొలం వద్దకు వెళ్లి బోరు మోటర్ ఆన్ చేయగా స్టార్ట్ కాలేదు విద్యుత్ సరఫరా కావడం లేదని గమనించిన గణేష్ సమీపంలో ఉన్న ట్రాన్స్ఫర్ దగ్గరికి వెళ్లి ట్రాన్స్ఫర్ ను బంద్ చేస్తున్న సమయంలో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
11-03-2024
6

## జి.హెచ్.ఎం.సి పారిశుద్ధ కార్మికులను సన్మానించిన జగదీశ్వర్ గౌడ్.

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసే విధంగా అనేక పథకాలు అమలు చేస్తోంది.. : ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గ మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ నందు కాలనీ మహిళ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జి.హెచ్.ఎం.సి పారిశుద్ధ కార్మికులను సన్మానించారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతికి చేపడుతున్న సంక్షేమ పథకాలు,ప్రతి ఇంట్లో సంక్షేమం,ప్రతి ముఖంలో సంతోషం లక్ష్యంగా పని చేస్తూ జనాభాలో సగం కంటే ఎక్కువగా ఉన్న మహిళలు సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం,భద్రత కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, మనెపల్లి సాంబశివరావు, రాజేష్, శ్రీనివాస్, ప్రసాద్, మహిళలు లక్ష్మీ, అనిత, భవాని, చంద్రకళ, శిరీష, విజయ మహిళలు పాల్గొన్నారు.

## రాజయోగ మెడిటేషన్ సెంటర్ (ఓం శాంతి)లో ఘనంగా త్రిమూర్తి శివ్ 88వ జయంతి వేడుకలు



**ముఖ్య అతిథులుగా ఇన్చార్జి బండి రమేష్ శేరిలింగంపల్లి నియోజవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ జీవీఆర్, శేరి సతీష్ రెడ్డి,**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి జిహెచ్ఎంసి సర్కిల్, వివేకానంద నగర్ కాలనీ డివిజన్ లోని రాజయోగ మెడిటేషన్ సెంటర్ (ఓం శాంతి) నందు త్రిమూర్తి శివ్ 88 వ జయంతి సందర్భంగా బీకే సరోజినీ బహెన్ ఆధ్వరంలో ఓంశాంతి పతాకాన్ని ఆవిష్కరించి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ శేరిలింగంపల్లి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ కూకట్పల్లి సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, (జీవీఆర్ ) శేరి సతీష్ రెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి, సుదర్శన్ మేకల, కల్పన గౌడ్, బాషుపాక యాదగిరి, జ్యోతి బహెన్, కల్పన బహెన్, పద్మ బహెన్, విద్య బహెన్, తదితరులు పాల్గొన్నారు..

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు..

**ఘన నివాళులు అర్పించిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేపీహెచ్ బీ కాలని 5 వ ఫేస్ పార్టీ కార్యాలయం వద్ద భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే అయిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రేమ కుమార్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే తన జీవితాన్ని మహిళల హక్కులు విద్య కోసం అంకితం చేసింది అని,బాల్య వివాహాలు, సతి మరియు కుల వివక్ష వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా కూడా ఆమె పోరాడారు. ఆమె సంఘ సంస్కర్త, విద్యావేత్త మానవతావాదితో పాటు సమృద్ధిగా మరాఠీ రచయిత్రి అని అన్నారు. ఈ కార్యక్రమములో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్ ,వేముల మహేష్ కలిగినిడి ,ప్రసాద్ ,అంజి సత్యసాయి, అన్నపురెడ్డి వెంకటస్వామి ,నా మన బుల్లి రాజు ,ఆవుల రంగబాబు , బండారు వెంకటేష్ ,వెంకటేశ్వరరావు , పులగం సుబ్బు , శేఖర్, కిరణ్ , తోట మురళి , సంపత్ కుమార్ , సిద్ధార్థ , బాబు తదితరులు పాల్గొన్నారు...

# రుణమాఫీ కాలే...

(మొదటి పేజీ తరువాయి)..

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బోధన్‌లో మూడు వేల ఓట్లు, జుక్కల్‌లో 1140 ఓట్లు, కామారెడ్డిలో ఆరు వేల స్వల్ప మెజారిటీతో ఓడి పోయామని, రాష్ట్రంలోని చాలా స్థానాలలో స్వల్ప మెజారిటీతో ఓడిపోయామని గుర్తు చేశారు. ప్రజలు మార్పు కోరుకోవాలని ప్రచారం చేశారని, కానీ మార్పు అంటే పంటలు ఎండిపోవడమా, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడమా అని ప్రశ్నించారు. డిసెంబర్ 9న రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తానని మాట్లాడిన ముఖ్యమంత్రి ఇప్పటికీ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి.. నేడు లక్ష రూపాయలే ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల విషయమై ప్రతిపక్షంలో ఉన్న తాము నిలదీస్తే తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నా తాము ప్రజలకోసం పోరాటం చేస్తామని అన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని మార్చి 17 వరకు ఓపిక పడుదామని, గ్యారెంటీలు అమలు కాకపోతే నిలదీద్దామని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వానికి వంద రోజులు నిండిన వెంటనే ఆడబిడ్డలు కాంగ్రెస్‌కు బొంద తవ్వుతారని అన్నారు. ఇంట్లో ఉన్న ఆడపడుచులకు చేయూత పథకం కింద 10,500 ఇస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపు రైతులు పండించిన వరి పంటకు క్వింటాలుకు రూ,500 బోనస్ ప్రకటించాలని, ఎండిపోయిన పంటకు పదివేల నష్టపరిహారం చెల్లించాలని, రెండు లక్షల రుణమాఫీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాలంతెచ్చిన కరువు రాలేదని కాంగెస్ తెచ్చిన కరువు వచ్చిందని ఎద్దేవా చేశారు. సాధారణ వర్షపాతం కంటే 14% నమోదైందని, కేవలం కెసిఆర్‌పైన, రైతులపైన కోపంతోనే పంటలు ఎండిపోవడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమని, రోజూ రెండు టిఎంసిల నీటిని మేడిగడ్డ, సుందిళ్ల, మిడ్‌మానేర్ ద్వారా నిజాంసాగర్, మంచిప్ప ద్వారా కామారెడ్డి ప్రాంతానికి సాగునీరు అందించే బృహత్తర ప్రణాళికను చేపట్టామని అన్నారు. 1600 మీటర్లలో 85 పిల్లర్లతో ప్రాజెక్టును నిర్మిస్తే అందులో రెండు, మూడు పిల్లర్లు కుంగిపోతే మూడు నెలల్లో రిపేరు చేయవచ్చని, దానిని రిపేరు చేయకుండా తమను విమర్శించడానికే కాంగ్రెస్ మంత్రులు, నాయకులు పరిమితమయ్యారని అన్నారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎక్కువ రోజులు సాగదని జోస్యం చెప్పారు. తమ నేత కెటిఆర్ విసిరిన సవాల్‌కు సిఎం పది రోజులైనా పత్తాలేకుండా పోయారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవి, మాజీ ఎంఎల్ఎ జాజాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్‌ఎస్‌తో పొత్తుకు మాయావతి గ్రీన్‌సిగ్నల్

**సీట్ల పంపిణీపై త్వరలో స్పష్టత**

**బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటన**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో బిఎస్‌పి, బిఆర్‌ఎస్ పార్టీల మధ్య పొత్తుకు బిఎస్‌పి జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి అనుమతి లభించిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదివారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఇరు పార్టీలు కలిసి పోటీచేస్తాయని ప్రకటించారు. బిఎస్‌పి, బిబీఆర్‌ఎస్ పార్టీల కూటమి చర్చలపై రాష్ట్రంలో ఏర్పడిన సందిగ్దానికి బెహన్‌జీ మాయావతి తెరదించారని ఆయన వివరించారు. రాష్ట్రంలోని బిఆర్‌ఎస్ ఎన్‌డిఎ, ఇండియా కూటమిలో లేనందున ఆ పార్టీతో కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ హై కమాండ్ అనుమతించిందని తెలిపారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలలో బిఎస్‌పి, బిఆర్‌ఎస్ పార్టీలు ఉమ్మడిగా పోటీ చేసే స్థానాలపై త్వరలో స్పష్టత ఇవ్వనున్నట్లు వివరించారు. బిఎస్‌పి,బిఆర్‌ఎస్ కూటమి కలిసి పోటీ చేసే స్థానాలపై త్వరలోనే సంయుక్త ప్రకటన ఉంటుందని తెలిపారు.

## శ్రీ ఆంజనేయస్వామి ఆలయపునఃనిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించిన వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్ వాసులు వివేకానందనగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు స్వగృహంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని పునః నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో ఆలయ నిర్మాణ నమూనా ను పరిశీలించారు. అనంతరం ఆలయ నిర్మాణ శైలి తదితర అంశాలపై చర్చించారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం అందించడానికి ముందుకు వచ్చిన కపిల్ గుప్తా దంపతులను శాలువాతో సత్కరించారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ బాకీ, దత్తు, సాగర్, రాంరెడ్డి, విష్ణు, శ్రీనివాస్, రాంచందర్, లింగం, గోపాలకృష్ణ, శివ, శేషగిరి చారి, శ్రీనివాస్, రాజు చారి, విజయ భవాని, శిల్పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు....

## ట్రస్మా కూకట్ పల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ట్రస్మా కూకట్ పల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు సూచించిన ఎన్నికల నియమావళిని పాటిస్తూ సుమారు 60 మంది సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని ప్రకటించారు. ట్రస్మా కూకట్ పల్లి మండల చైర్మన్ గా సురభి రవీందర్ రావు, సలహాదారు గుండడి అశోక్, అధ్యక్షుడు డొల్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి యద నరేందర్, కోశాధికారి చింతలగారి వెంకట్ స్వామి నియమితులయ్యారు. ట్రెస్మను మరింత బలోపేతం చేస్తామని నూతన కార్యవర్గం ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమను ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు...

## యాచకురాలు గొంతు కోసి దారుణ హత్య

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



బిక్షాటన చేస్తూ కడుపు నింపుకునే ఒక మహిళను గుర్తుతెలియని దుండగులు కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేసిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హస్తినాపురానికి చెందిన సాతు శ్రీరాములు అనే వ్యక్తి ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సెక్షన్ ఇన్చార్జిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న పాత ఈ చలాన్ కాంపౌండింగ్ బూత్ లో రక్తపు మడుగులో పడి ఉండి ప్రాణాలు కోల్పోయిన మహిళ శవాన్ని గుర్తించాడు. సుమారు 30 సంవత్సరాల వయస్సు గల ఆమె మృతదేహానికి కొద్ది దూరంలో కత్తి ఉండడాన్ని అతను గమనించాడు. వెంటనే సాతు శ్రీరాములు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. హత్యకు గురైన మహిళ భిక్షాటన చేస్తూ జీవనోపాధి పొందుతుందని అప్పుడప్పుడు గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి తో కలసి బూత్ కాంపౌండ్ చేస్తూ రాత్రి సమయంలో ఫుట్ పాత్ లపై పడుకునేదని, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని తాను భావిస్తున్నట్లుగా ఎల్బీనగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సాతు శ్రీరాములు పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లుగా ఎల్బీనగర్ ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలకు ఫ్రీ కరెంట్

(మొదటి పేజీ తరువాయి)..

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. స్కిల్ యూనివర్శిటీ కోసం ఐఎస్బీ తరహాలో గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలన్నారు. న్యాక్ పై పూర్తిస్థాయిలో దష్టిసారించాలన్నారు. సచివాలయం నుంచి కిందిస్థాయి వరకు ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) తీసుకు వచ్చే యోచన చేస్తున్నామని తెలిపారు.

## డిప్యూటీ సిఎం భట్టిపై విహెచ్ గరం గరం

(మొదటి పేజీ తరువాయి)..



నా కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లో లేరని, సోనియా, రాహుల్ గాంధీలు నాకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### నేను లోకల్ కాదంటా..?

నేను లోకల్ కాదంటున్నారు, రేణుకాచౌదరి, నాదెండ్ల భాస్కర్, రంగయ్యనాయుడు లోకలా అంటూ ఆయన ప్రశ్నించారు. పదవులు ఆశించకుండా పనిచేసిన తనకు న్యాయం చేయాలని ఆయన విన్నవించారు. ఖమ్మం లోక్‌సభ సీటును తనకు కేటాయిస్తే కచ్చితంగా గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో బిసిలకు అన్యాయం జరుగుతుందని, బిసిల ఓట్లు కాంగ్రెస్‌కు అవసరం లేదా, బిసిలు కేవలం ఓట్లు వేసే మిషన్లు మాత్రమే అని ఆయన ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ న్యాయ్‌యాత్ర, కులగణన అంటున్నారు, రాహుల్ అయినా తనకు న్యాయం చేయాలని విహెచ్ సూచించారు. ఖమ్మం నుంచి రాహుల్ పోటీ చేస్తే తాను తప్పుకుంటానని, లేకపోతే ఖమ్మం నుంచి పోటీకి తానే అర్హుడినని ఆయన తెలిపారు. తాను చనిపోయే వరకు పార్టీలో ఉంటానన్నారు. చనిపోయిన తరువాత పార్టీ జెండా తనపై ఉంటుందన్నారు. నేను పార్టీ మారే వ్యక్తిని కాదన్నారు. తాను పార్టీలో ఎందరికో సాయం చేశానన్నారు.

### నాకు వయసు ఇంకా మించిపోలేదు

నాకు వయసు ఇంకా మించిపోలేదు. ఇప్పటికి నేను చాలా చురుగ్గా పని చేస్తున్నానని, పార్టీలో నా మాదిరిగా పనిచేసే నేత ఎవరూ లేరని ఆయన తెలిపారు. ప్రజలకు సేవ చేయాలన్నదే నా తపన అని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం ఇటీవల కాంగ్రెస్ పార్టీ నలుగురు అభ్యర్థులను ప్రకటించిన మరికొంతమంది పేర్లను ఢిల్లీ అధిష్టానానికి పంపారు. ఆయా నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై విహెచ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి తానుచేసిన త్యాగాలకు గుర్తుగా ఖమ్మం నుంచి తనను బరిలో దింపి గెలిపించాలని ఆయన అధిష్టానాన్ని కోరారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066